నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
సోమవారం 18 ఆగస్టు 2025 పేజీలు 8






పీ4 నుంచి..

# మరో విజయ ప్రస్థానం

- 5,465 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా కృష్ణా మిల్క్ యూనియన్
- గ్రామీణ నిరుపేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కొత్త ప్రయాణం
- ఈ మార్గదర్శనం ఎందరికో స్ఫూర్తిదాయకం: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

మిగతా 2లో

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వినూత్న పీ4 విధానంలో మరో మైలురాయి. పాలు, పాల ఉత్పత్తులను విక్రయిస్తూ.. పాడి రైతుల

## శ్రీను హోటల్ ఆక్రమణలను తొలగించండి



- ఆక్రమణలతో నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన శ్రీను హోటల్
- ట్రాఫిక్‌ని నియంత్రించి ప్రమాదాలను నివారించాలని కోరుతున్న స్థానికులు
- మామూళ్ల మత్తులో స్థానిక అధికారులు
- ఫిర్యాదుదారులపై బెదిరింపులకు పాల్పడుతున్న వైనం

**వత్సవాయి, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి హోటల్ (శ్రీను హోటల్) జగ్గయ్యపేట నుండి వైరా వెళ్ళు రోడ్డు రహదారిపై ఉండడం వలన ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉండి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి అని శీను హోటల్ ఆక్రమణలను తొలగించినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చు అని వై బాబురావు పి జి ఆర్ ఎస్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక)లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీను హోటల్ ఆర్ అండ్ బి రోడ్డును అక్రమించడం వలన ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడి ఇక్కడ ప్రమాదాలు నిత్యం జరుగుతూ ఉంటాయన్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత హడావుడిచేసే అధికారులు ప్రమాదాలు జరగకముందే ముందస్తు

మిగతా 2లో...

# లెక్క పక్కాగా ఉండాలి..




వివరాలు 8లో

# పునరావాస కేంద్రాలకు తరలిరావాలి



నగర పరిధిలోనే కాదు.. బుడమేరు కాలువ ప్రవాహంలో..

## ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** బుడమేరు ప్రవాహంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు విజయవాడ నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ సిబ్బంది. కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌యం ఆదేశాల మేరకు రామావు పాడు పంచాయతీ పరిధిలో గల ఎస్ ఎల్ వి గ్రాండ్ వద్ద పేరుకుపోయిన గుర్రపు డెక్కలు, వ్యర్థాలను ఆదివారము ఉదయం ఇంజనీరింగ్ విభాగం తొలగించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల బుడమేరు కాలువలో ఎటువంటి అడ్డంకులు లేకుండా ఇంజనీరింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు డీసిల్టింగ్ చేస్తున్నప్పటికీ, మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## శ్రీను హోటల్ ఆక్రమణలను తొలగించండి

చర్యలు చేపడితే బాగుంటుందని ఆయన తెలిపారు. ఆక్రమణలను తొలగించడంలో స్థానిక అధికారులు తాత్సారం చూపటం వెనుక అంతర్యం ఏమిటో.. అని ఇది కేవలం హోటల్ యాజమాన్యం ఇచ్చే నెలవారి మామూళ్లకు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అంతేగాక హోటల్ కు ఉత్తరం వైపున ఉన్న రోడ్డును సైతం ఆక్రమించి మరుగుదొడ్డిని రేకుల షెడ్డును నిర్మించి అక్కడ కట్టెలు పొయ్యి ఏర్పాటు చేయడం జరిగిందని ఆ రోడ్డు నుండి వచ్చే ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉంటుందని అదేమని ప్రశ్నిస్తే వారిపై దురుసుగా మాట్లాడుతూ అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడుతూ ఉంటాడని గ్రామస్తులు తెలుపుతున్నారు. అంతేగాక హోటల్ నిర్వహణకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేనట్లు సమాచారం. అంతేకాక హోటల్ లో తయారు చేసే ఆహార పదార్థాలు (నిల్వ ఉంచిన) కలుషితమై ఉంటాయని పరిసరాల పరిశుభ్రత సరిగా ఉండదని ఆయన ఆరోపించారు. ఈ విధంగా అపరిశుభ్రంగా ఉన్న ఆహార పదార్థాలు తిన్నవారికి అనారోగ్యానికి గురై ఆసుపత్రులకు పాలై ఆర్థికంగా నష్టపోతున్నారని కనుక ఈ హోటల్ యాజమాన్యం పై సమగ్ర విచారణ జరిపించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ హోటల్లో ధరల నియంత్రణ కూడా లేదు అని అన్నారు. తన ఆర్థిక బలంతో అధికారులను సైతం ప్రలోభ పెట్టి యదేచ్చగా తన వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదే క్రమంలో కొంతమంది తన అనుచరుల సహాయంతో తనపై కూడా బెదిరింపులకు పాల్పడుతూ వివిధ రకాలుగా ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు ఆయన పత్రికా ముఖంగా తెలిపారు. ఈ విధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హోటల్ నిర్వహణపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### నగర పరిధిలోనే కాదు.. బుడమేరు కాలువ ప్రవాహంలో
## ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు

బుడమేరు ప్రవాహంలో అంతరాయాన్ని గమనించారు ఇంజనీరింగ్ సిబ్బంది. బుడమేరు కాలువ మొత్తం డ్రోన్ ద్వారా అంతరాయం ఎక్కడ ఏర్పడిందో పరిశీలించగా, రామవరపాడు పంచాయతీ పరిధిలో గల ఎస్ ఎల్ వి గ్రాండ్ వద్ద గుర్రపు డెక్క, వ్యర్థాలు పేరుకుపోవడం గమనించి, బుడమేరు ప్రవాహంలో ఎటువంటి అంతరాయం రాకూడదని ఉద్దేశంతో లాంగ్ ఆర్మ్ ప్రోక్ లైనర్, జెసిబి లతో, పేరుకుపోయిన వ్యర్థాలను గొర్రెపు డక్కలను తొలగించారు. బుడమేరు, బందరు, ఏలూరు, రైవస్ కాలవలు నగర పరిధిలో ఉన్నప్పటికీ వాటి చిట్టచివరి స్థానం ఎక్కడున్న, అవి నగర పరిధి కాకపోయినా వాటి ద్వారా నగర పరిధిలో గల కాలవల్లో ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో కాలువలు చిట్టచివరి వరకు ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, అధికారులను ఎప్పటికప్పుడు ఆదేశిస్తూ పర్యవేక్షిస్తున్నారు కమిషనర్ ధ్యానచంద్ర. అందులో భాగంగా, కమిషనర్ ఆదేశాలను అనుసరిస్తూ విజయవాడ నగర పరిధిలో బుడమేరు ప్రవాహంలో ఎటువంటి అంతరాయం లేకపోయినప్పటికీ, నగర పరిధి కాని ప్రాంతాలలో అంతరాయం ఉన్నందున, విజయవాడలో బుడమేరు నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నందున నగర పరిధి కాని ప్రాంతాలలో వ్యర్థాలను తొలగించే చర్యలు తీసుకుంటున్న చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి,పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి. సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఇంజనీర్స్ సింధూరను కమిషనర్ ధ్యానచంద్ర అభినందించారు. అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ కూడా పేరు కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఎటువంటి సందేహాలు ఉన్న వెంటనే కమిషనర్ ని సంప్రదించాలని అన్నారు.

## నేడు సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ



**తిరుపూరు మేజర్ న్యూస్ :** స్థానిక శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాస రావు సారథ్యంలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ నేడు నిర్వహించనున్నట్టు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, స్థానిక వినాయక స్వామి గుడి వద్ద ఉదయం 10:00 గం లకు కార్యక్రమం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీనటుడు సుమన్ హాజరవుతున్నట్లు తెలిపారు, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమములో బీసీ సంఘాలు, నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సానుభూతిపరులు, మహిళలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆహ్వానించారు,

## మన కోసం మనం ట్రస్టు విరాళం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛసుందర చల్లపల్లి సాధనలో భాగంగా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్న మన కోసం మనం ట్రస్టు ప్రముఖ వైద్యురాలు డాక్టర్ నాగరాణి రూ.20వేల విరాళం అందించారు. గుంటూరు వైద్యకళాశాల పూర్వ విద్యార్థుల బృందంలో డాక్టర్ నాగరాణి చల్లపల్లిని సందర్శించారు. స్వచ్ఛ చల్లపల్లికి తనవంతు బాధ్యతగా విరాళం అందిస్తున్నట్లు తెలిపారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్కు విరాళం చెక్కును అందచేశారు. హిందూ స్మశానవాటిక అభివృద్ది నిమిత్తం ట్రస్టు, స్థానిక గౌడపాలెంకు చెందిన మురారి శివశంకర్ కుమారుడు సాత్విక్ రూ.10వేల విరాళాన్ని డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి దంపతులకు గౌడపెద్దలు వేమ ఎల అర్జునరావు, నాగశ్రీనివాసరావుల ద్వారా అందచేశారు.

# పీ4 నుంచి మరో విజయ ప్రస్థానం

(మొదటిపేజీ తరువాయి)

సంక్షేమంతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ పీ4లో మేము సైతం అంటూ 5,465 గ్రామీణ బంగారు కుటుంబాలకు మార్గదర్శనం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చింది. ఈ మేరకు కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులు తాజాగా నందిగామ మండలం, మునగచర్లలో జరిగిన సామూహిక గోకులం కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు ప్రమాణ పత్రాలు అందజేశారు. వత్సవాయి మండలం నుంచి 1,524 బంగారు కుటుంబాలు, పెనుగంచిప్రోలు మండలం నుంచి 1,192, విస్సన్నపేట మండలం నుంచి 1,255, విజయవాడ గ్రామీణ మండలం నుంచి 747, చందర్లపాడు నుంచి 747 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంజనేయులు ప్రకటించారు. బంగారు కుటుంబాల ఆర్థికస్థితిగతులను అధ్యయనం చేసి.. వారి జీవితాలను సాధికారత దిశగా నడిపించేందుకు అవసరమైన చేయూత అందించనున్నట్లు పేర్కొన్నారు. పాడి పశువుల కొనుగోలుకు కేడీసీసీ ద్వారా ఇచ్చే రూ. లక్ష చొప్పున రుణాలకు సంబంధించి వడ్డీని యూనియన్ భరిస్తుందన్నారు. పశు గ్రాసంతో పాటు పశు వైద్యసేవలు వంటి విషయాలపై యూనియన్ ప్రత్యేకంగా దృష్టిసారిస్తుందని.. అవసరం మేరకు సామూహిక గోకులాలు ఏర్పాటుచేసి వాటిని సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపిస్తామన్నారు. మహిళా పాడి రైతులను కూడా పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని.. పాడితో కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి అడుగులువేస్తామన్నారు. బంగారు కుటుంబాలకు చెందిన సభ్యులకు అవసరం మేరకు ఆరోగ్య సేవలు కూడా అందిస్తామని వివరించారు. మేలు జాతి పశు సంతతి, పాల ఉత్పత్తి వృద్ధికి వీలుగా పెయ్యి దూడలు పుట్టేలా లక్ష డోసుల లింగ నిర్ధారిత వీర్యాన్ని అందించేందుకు రూ. కోటి సహాయాన్ని కూడా కృష్ణా మిల్క్ యూనియన్ ప్రకటించింది. రూ. 150 విలువైన ఒక్కో డోసుకు రూ. 100 రాయితీ ఇవ్వనున్నట్లు వివరించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ముఖచిత్రాన్ని మార్చే సత్తా పాడి పరిశ్రమకు ఉందని.. ఈ నేపథ్యంలో పాడితో పేదరికాన్ని తరిమికొట్టాలనే సంకల్పంతో వేల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిన కృష్ణా మిల్క్ యూనియన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని యూనియన్లు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, వ్యక్తులు.. ఇలా మనసున్న ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

## ప్రజలందరు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున చల్లపల్లి మండలంలోని ప్రజలందరు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చల్లపల్లి తహశీల్దార్ కె. వనజాక్షి పేర్కొన్నారు. వీఆర్వోలు అందరూ అప్రమత్తతతో ఉండవలెననీ, నదీతీర గ్రామాలైన నడకుదురు, నిమ్మగడ్డ, వెలివోలు, ఆముదారులంక గ్రామాల నుంచి ఎవరూ లంక గ్రామాలకు గాని, నదిలోనికి గాని వెళ్లకుండా చూడవలెననీ ఆదేశించారు. గుండేరు డ్రైన్ ఉన్న గ్రామాల్లోని పల్లపు ప్రాంతాలు మునిగే ప్రమాదం ఉన్నందున అక్కడ నివసించే వారికి తగు ముందస్తు జాగ్రత్తలు తెలియజేయవలెనని పేర్కొన్నారు. భారీ వర్షాలు రానున్నందున సదరు విషయాన్ని మండలంలోని గ్రామాలలో ముందస్తు చర్యగా టాంటాం ద్వారా తెలియజేయాలని ఆమె చెప్పారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు

**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాలు జరిగాయి. 175వ ఉచిత కంటి శుక్లముల పరీక్షా శిబిరాన్ని చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని ప్రారంభించారు. శిబిరంలో డాక్టర్ మోహనరావు 50మందిని పరీక్షించి 17మందికి ఐఒఎల్ శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. హోమియో వైద్యశిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. సమాజసేవలో ఆర్యవైశ్యులు ముందువరుసలో ఉంటారనీ, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు అభినందనీయమని ఉపసర్పంచ్ నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాజేటి అమరవాణి, గోళ్ల వెంకటరత్నం, జూపూడి కిరణ్, గోళ్ల ద్రోణ, దీం టకుర్తి జ్యోతి, అన్నం సత్యవాణి, తమ్మన సతీష్, వరదా హరిగోపాల్, మలిశెట్టి చెంచురాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఉపసర్పంచ్ ముమ్మనేని నానిని వాసవీక్లబ్ సభ్యులు దుశ్శాలువాతో సత్కరించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**జగ్గయ్యపేట:ఆగస్టు 17 మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని వి ఎస్ పి క్వార్టర్స్ ప్రాంగణంలో గల శ్రీ భూ సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకం ప్రత్యేక అలంకారాలను నిర్వహించారు. సాయంత్రం కృష్ణుడు గోపికల వేషాలలో చిన్నారులు శ్రీకృష్ణుని కీర్తనలను ఆలపిస్తూ గోపికలు నృత్యాలను చేశారు. ఈ కార్యక్రమంలో జేఎస్‌ఎం ఉద్యోగ ప్రముఖులు కిరణ్ కుమార్ సింగ్ దంపతులు, డాక్టర్ కుసుమ నరేష్ దంపతులు, హేమ నాయక్ దంపతులు పలువురు చిన్నారులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఫ్లడ్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉండాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఫ్లడ్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌యం అన్నారు. ఆదివారం సాయంత్రం రామలింగేశ్వర నగర్ సాయిరాం కట్ పీసెస్ వీధి చివర గల రిటైనింగ్ వాల్ వద్ద ఫ్లోడ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వరద ముంపు ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలుగా ఫ్లడ్ రెస్పాన్స్ టీం లను అక్కడ మూడు షిఫ్ట్ లలో అందుబాటులో ఉండాలని, మిషనరీ అంతా దానికి తగ్గట్టుగా అందుబాటులో ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బంది తలెత్తని ఇవ్వకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు గౌతు లచ్చన్న



**తోట్లవల్లూరు ఆగస్టు 17 మేజర్ న్యూస్ :** సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను మండల పరిధిలోని వల్లూరుపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా గౌతు లచ్చన్న మనుమరాలు, పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి మేళతాళాల తో ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని గౌతు లచ్చన్న విగ్రహానికి ఎమ్మెల్యేలు శిరీష, కుమార్ రాజాలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. అటువంటి మహనీయుని ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారి అభివృద్ధికి తగు నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీలకు రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. గతంలో పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు బీసీ రిజర్వేషన్లను ప్రారంభించగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక వాటిని మరింత పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి వీరంకి పరుశురాం, ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు రామినేని వెంకట కుటుంబ నరసింహారావు, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వర రావు, వల్లూరు పాలెం గ్రామ మాజీ సర్పంచ్ చెన్నుపాటి పూర్ణచంద్రరావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఆచంట కోటేశ్వరరావు, వల్లూరుపాలెం నీటి సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ రవీంద్రబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈదే వాసు, పెద్ద సంఖ్యలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా గన్నవరం ఏఎంసి పాలకవర్గ ప్రమాణస్వీకారం

### కష్టపడి పనిచేసిన వారికి పదవులు

### ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు (నరసయ్య), ఉపాధ్యక్షులు కొండేటి వెంకటేశ్వరావు ఇతర పాలకవర్గ సభ్యులతో ఆదివారం ఉదయం గన్నవరం మార్కెట్ యార్డ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టీడీపీ నాయకులు బచ్చుల బోసు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడిన వారికి కులమతాలకు అతీతంగా పదవులు ఇస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం లోని పార్టీ పదవుల్లో ఎక్కువ శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాలకు ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయని ఇందుకు మార్కెట్ కమిటీ పాలక వర్గం ఉదాహరణ అని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వజ్రణం హరిబాబు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో అరాచక శక్తులను ఎదుర్కొని పార్టీ కోసం పనిచేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా పార్టీ కోసం పనిచేసిన వారికి పార్టీ పరంగాను నామినేటెడ్ పోస్టుల్లోనూ సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు మంచిని ఆదరించి చెడ్డ వ్యక్తుల దూరంగా పెడతారని చెప్పారు ఏఎంసి చైర్మన్ గా నరసయ్య అన్ని విధాలా అర్హుడని పేర్కొన్నారు. ఆయన ఇంటిపై దాడి చేసి కార్లు ధ్వంసం చేసినా వెనుకడుగు వేయకుండా గత ఎన్నికల్లో అరాచక శక్తులకు ఎదురు నిలిచి పోరాటం చేశారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బాలవర్ధనరావు మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతులకు చేదోడువాదోడుగా ఉండాలని సూచించారు. ఆరుగాలా కష్టపడిన రైతుకు గిట్టుబాటు ధరకు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నూతన పాలకవర్గం ప్రస్తుతం రూ. 6.5 కోట్ల ఆదాయాన్ని సంవత్సర కాలంలో 8.30 కోట్లకి పెంచేలా పనిచేయాలని, టీడీపీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేయాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలో జనసేన, టిడిపి వేరు కాదని రెండు పార్టీలు ఒక్కటిగా కలిసి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. 2019 ఎన్నికల్లో తాను వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఇదే గూడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ తదితరులు, తన ఓటమికి ఎంతగానో కృషి చేశారని వారిద్దరి వల్లే తాను ఓటమి చెందానని తెలిపారు. 2024 ఎన్నికల్లో అంతకన్నా రెట్టించిన ఉత్సాహంతో తనను గెలిపించేందుకు పనిచేశారని, నరసయ్యను పార్టీ మారాలని వైసిపి నాయకులు ఎంత ఇబ్బంది పెట్టినా వేరవక టిడిపికి పనిచేశారని గుర్తు చేశారు. పులివెందుల కన్నా దారుణంగా ఉన్న గన్నవరం నియోజకవర్గంలో అరాచక శక్తులను అడ్డుకొని గన్నవరంలో విజయానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. నరసయ్యకు పదవి రావటానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు మాధవ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, టిడిపి నాయకులు బచ్చుల బోస్ లకు రాష్ట్ర స్థాయిలో పదవులు ఇవ్వాలని ఇప్పటికే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల కు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. టిడిపికి కంచుకోటగా ఉన్న గన్నవరం నియోజకవర్గంలో పార్టీని మరింత ప్రతిష్టపరిచేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు ఇప్పటికే 7వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వివరించారు రానున్న నాలుగేళ్ల కాలంలో గన్నవరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని యార్లగడ్డ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, బిజెపి రైతు మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, టీడీపీ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకృష్ణ, దొంతు చిన్న, గూడపాటి తులసిమోహన్, దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ల చిన్నరామారావు, వేములపల్లి శ్రీనివాసరావు, మూల్పూరి సాయి కళ్యాణి, కలపాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పాలకవర్గ చైర్మన్ నరసయ్యతోపాటు వివిధ ప్రాంతాల నుంచి పాలకవర్గ సభ్యులు ర్యాలీగా గన్నవరం చేరుకున్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన యార్లగడ్డకు నాయకులు కార్యకర్తలు గజమాలలతో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున హాజరైన నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చుతూ పండుగ వాతావరణంలో పాలకవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. కాగా యార్లగడ్డ వైరల్ జ్వరంతో బాధపడుతూనే చేతికి కాన్యులాతో ప్రమాణ స్వీకారానికి హాజరు కావడం గమనార్హం.

## ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరవేయడంలో మీడియా పాత్ర కీలకం




**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమని మైలవరం ఏఎంసీ చైర్మన్ పి నవ్య శ్రీ అన్నారు. మైలవరం లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలు పరిష్కరించటానికి కృషి చేస్తానన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా వ్యవహరిస్తున్న పాత్రికేయులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వెల్వడం పీఏసీఎస్ చైర్మన్ పి సతీష్ మాట్లాడుతూ మీడియా ప్రతినిధులకు కూటమి ప్రభుత్వం సముచిత స్థానాన్నిచ్చి గౌరవిస్తుందన్నారు. మైలవరం ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ నేరాలను అరికట్టి, శాంతి భద్రతలను నెలకొల్పే విషయంలో పోలీసుల చర్యలను సమాజానికి చేరవేస్తూ మీడియా మూల పాత్ర పోషిస్తుందన్నారు. మైలవరం పరిధిలో నేరాలను నిరోధించడంలో ఎప్పటికప్పుడు సమాచారాన్నిస్తూ, పోలీసులను అప్రమత్తం చేయడంలో పాత్రికేయుల సహకారం హర్షణీయమని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.వెంకట్రావు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే యూనియన్ పాత్రికేయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తుందని అక్రిడిటేషన్ బస్సు పాసులు, రైల్వే పాసులు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయించడానికి ఏపీయూడబ్ల్యూజే ఎంతో కృషి చేసిందని గుర్తు చేశారు. ఇంకా పాత్రికేయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య మాట్లాడుతూ మైలవరంలో జనసేన పార్టీ ఆవిర్భావం అనంతరం చిన్న పార్టీగా ఉన్న జనసేన పార్టీ మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని దక్కించుకునే స్థాయికి వెళ్ళడంలో పాత్రికేయుల సహకారం ఎంతో ఉందని కొనియాడారు. భవిష్యత్ లో ఏపీయూడబ్ల్యూజే మరిన్ని ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు నిహిత మాట్లాడుతూ రోగుల పట్ల వైద్యం పరంగా మైలవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల కృషిని, వైద్యులుగా తాము పడుతున్న కష్ట నష్టాలను ప్రజలకు, ప్రభుత్వానికి చేరవేసే వారధిగా మీడియా పాత్ర కీలకమన్నారు. విష జ్వరాలు, ప్రమాదకరమైన జబ్బుల భారిన పడి ప్రజలు సతమతమవుతున్నప్పుడు ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రభుత్వానికి అందించి మెరుగైన వైద్య సేవలు, మందులు అందించడానికి మీడియా కూడా వార్తల రూపంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం సీనియర్ పాత్రికేయులకు సన్మాన కార్యక్రమంలో భాగంగా మైలవరం నియోజకవర్గ ఆంధ్రప్రభ ఇన్చార్జి డేవిడ్, చండీ నాగ ప్రసాద్ లను దుశ్శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు, యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చండీ నాగ ప్రసాద్, యూనియన్ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు రాజారెడ్డి, మురళి బాబు, మన్నే సాంబ శివరావు, వైడీపీ రెడ్డి, బుద్దవరపు వెంకట్రావు, ఆంధ్రప్రభ డేవిడ్, సూర్య ఎండిఅక్బర్, యూనియన్ సభ్యులు, జర్నలిస్ట్ మిత్రులు బాలు, కే.ఎన్.వీ.డీ ప్రసాద్, ఆరీఫ్, రాజీవ్ రాజు, రామాంజనేయులు, ఎండీ అక్బర్, జి.డేవిడ్, బత్తుల శ్రీనివాసరావు, వజ్రం సురేష్, శ్రీనివాసరావు, వెంకయ్య, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.





జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే...

## ఏపీయుడబ్ల్యూజే ఎజెండా

**యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్.**

**గన్నవరం, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపీయూడబ్ల్యూజే పని చేస్తుందని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గన్నవరం బుధవారం రోడ్లోని ఏపీయూడబ్ల్యూజే కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం యూనియన్ పథకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. సీనియర్ జర్నలిస్టులు మున్నంగి నిరీక్షణరావు, ధనియాల అప్పారావులకు శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ 1957 వ సంవత్సరం మానికొండ చలపతిరావు ఏర్పాటుచేసిన యూనియన్ అంచలంచెలగా ఎదుగుతూ నేడు 13వేలకు పైగా సభ్యత్వాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద యూనియన్ గా అవతరించిందన్నారు. నేడు రాష్ట్రంలో జర్నలిస్టులకు అందుతున్న వివిధ పథకాలు యూనియన్ కృషి ఫలితంగానే వచ్చాయని వివరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను రాష్ట్ర అసెంబ్లీల ప్రస్తావించి క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల కొత్త అక్రిడిటేషన్లు వెంటనే ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోడూరు రామకృష్ణ,కలపాల కరుణాకర్, బడుగు గౌరీ శంకర్, చింతా రాంబాబు, దాసరి చెంచు కృష్ణ, రామెళ్ళ శివరాంబాబు, అవ్వారు గోవిందరాజులు, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, అక్కినేని శ్రీనివాస ప్రణీంద్ర, పల్లెపు అంకమ్మ బాబు, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, కొమ్మూరి పవన్, కాళికిరణ్, నూకల శ్రీకాంత్, రేమల్లి రాజేష్, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, సుంకర మహేష్, నల్లగంచు రామకృష్ణ, కోటేశ్వరరావు, ప్రసన్న, ఎస్కె.రహీమ్, శ్రావణ్, సుధీర్, అబ్బురి సునీల్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రావణమాసంలో శ్రీకొండలమ్మకు భక్తుల తాకిడి

**గుడ్లవల్లేరు ఆగస్టు 17 మేజర్ న్యూస్ :** వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం, ఆదివారం సందర్భంగా అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారిని సుమారు 25,000 మంది పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీఅమ్మవారి దేవస్థానములో భక్తుల సదుపాయార్థం ఉచిత ప్రసాదం, త్రాగు నీరు, శానిటేషన్ లలో ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీకొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటన కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## మత్స్యభరోసా కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మత్స్యభరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి మత్స్యకారులకు అవసరమైన వృత్తి ఉపకరణాలు 75శాతం సబ్సిడీపై అందించాలని ఆంధ్ర ప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాన్జనేయులు ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా కేంద్రాల వలే ప్రతి ఫిష్ ల్యాండింగ్ సెంటర్,హార్బర్లలో మత్స్య భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ఆయా కేంద్రాలలో వలలు,తాళ్ళు,గాలాలు, ఐస్ బాక్సులు తోపాటు అవసరమైన వేట సామాగ్రిలను అందివ్వాలని ఆయన కోరారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం యూనిట్లు కు ఎంపికైన లబ్ధిదారులకు తక్షణం ఆయా యూనిట్లు అందివ్వాలని అన్నారు.ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకం వలను మత్స్యకారులు చేపల వేటకు వినియోగిస్తుంటారని ప్రభుత్వం గుర్తించిన సంస్థలవారి వద్ద వీరికి అవసరమైన వలలు, ఇతర వృత్తి పరికరాలు లభించడం లేదన్నారు.

## వైభవంగా అంకాలమ్మ తల్లి వార్షిక జాతర



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** అవనిగడ్డ మూడో వార్డులో కొలువై ఉన్న రజకుల కులదైవమైన అంకాలమ్మ అమ్మవారి వార్షిక జాతర వైభవంగా జరిగింది శ్రావణమాసం ఆదివారాన్ని పురస్కరించుకొని రజిక సోదరులు కుండలో ఉన్న అమ్మవారిని నెత్తి మీద పెట్టుకొని కృష్ణానది వరకు మేళ తాళాలు, డప్పు, కోలాటాలతో ఊరేగింపుగా వెళ్లి కృష్ణానది స్థానమాచరించి అమ్మవారికి ఉన్న పాత దుస్తులను మార్చి నూతన దుస్తులను సమర్పించి ఊరేగింపుగా తిరిగి దేవాలయముకు వచ్చి అమ్మవారిని ప్రతిష్టించారు.తొలుత తెల్లవారుజామునే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రికి భారీ అన్న సమారాధన నిర్వహించారు. రజక సోదరులు అందరూ ఏకమై అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో ఒక ఆదివారం అమ్మవారి ఆలయ వార్షిక జాతర మహోత్సవం నిర్వహిస్తున్నట్లు రజక సోదరులు తెలిపారు.

## ఘనంగా కన్నయ్య జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్య ప్రముఖులు నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఆర్యవైశ్య జిల్లా నాయకులు అవనిగడ్డ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు టిడిపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొని కన్నయ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు కన్నయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపి దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నేతలు నంబూరి వెంకటేశ్వరరావు, చన్నగిరి అయ్యప్ప, టిడిపి నేతలు కర్ర సుధాకర్ మండలి రామ్మోహన్రావు మెగావత్తు గోపి కంచర్ల ఆనంద్ ముళ్ళపూడి శ్రీనులతో పాటు పనులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలో క్యాన్సర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయడం ముదావహం



**పమిడిముక్కల ఆగస్టు 17 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముళ్ళపూడి గ్రామంలో సిటిజన్ ఫోర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాన్సర్ క్లబ్ పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన గ్రామీణ వాతావరణం లో ఉన్న ఈ ప్రాంతంలో క్యాన్సర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ను ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. ఈ ప్రాంతంలో ఈ సదస్సును ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుకు వచ్చిన సిటిజన్ ఫోర్స్ సిఎండి రమేష్ బాబుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిటిజన్ ఫోర్స్ సిఎండి పి.రమేష్ బాబు మాట్లాడుతూ ఒకరి కోసం అందరూ... అందరి కోసం ఒకరు.. అనే నినాదంతో తమ సంస్థ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. మన సంప్రదాయంలో పెళ్లిళ్లలో చదివింపులు అనే కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని సేవా దృక్పథంతో పనిచేసేందుకు క్యాన్సర్ క్లబ్ కు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ కబ్ లో సభ్యులుగా చేరినవారు తమ వంతు సహాయ సహకారాలను అందించడం ద్వారా దానిని సేవా మార్గంలో ఇతరులకు సహాయ సహకారాలు అందించేందుకు వినియోగిస్తున్నామన్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడే వారికి సహాయ సహకారాలను అందించాలనే లక్ష్యంతో క్యాన్సర్ క్లబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అనే నినాదంతో క్యాన్సర్ బారిన పడిన వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ క్లబ్ లో ఎవరైనా సభ్యులుగా చేరవచ్చునని, ఇది పూర్తిగా ఉచితమని, ఇందులో సభ్యులకు క్యాన్సర్ వ్యాధి సోకినట్లయితే మిగిలిన సభ్యుల సహకారంతో చికిత్సకి అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ గ్రామం వద్ద క్యాన్సర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని, త్వరలో నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా రమేష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పక్కాల అంజిబాబు, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు లింగమనేని బాబురావు, వేల్పూరు, ఐనంపూడి గ్రామాల సర్పంచులు రత్నం దిలీప్, వెంకటేశ్వరరావు, సుదాన్ యామిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణంలో లోపాలను ఎత్తిచూపిన ఎమ్మెల్యే

### త్వరలో సమస్య పరిష్కరిస్తామంటూ జాతీయ రహదారుల సంస్థ అధికారి హామీ




**పమిడిముక్కల ఆగస్టు 17 మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహదారిపై గోపువాని పాలెం రోడ్డు వద్ద నిర్మించిన ఫ్లైఓవర్ కింద అండర్ పాస్ రోడ్ లో రోడ్డు నిర్మాణం పూర్తి చేసినప్పటి నుండి కొద్దిపాటి వర్షానికే చిన్న చెరువుగా మారుతోంది. దీంతో వాహనదారులు గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు జాతీయ రహదారుల నిర్మాణ సంస్థ అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ నేపథ్యంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరిస్థితిని గమనించి అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ లతో ఆయన ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు. దీనిపై వెంటనే సంబంధిత అధికారి ఒకరు సమస్య ఉన్న ప్రాంతానికి వచ్చి ఎమ్మెల్యే తో కలిసి పరిశీలించారు. అండర్ పాసులో నిల్వ ఉన్న నీటిని పరిశీలించడంతో పాటు నీటి నిలువ కారణంగా గుంతల మయంగా మారిన రహదారిని చూశారు. దీనిపై జాతీయ రహదారి అధికారి 2, 3 రోజుల్లో కాంక్రీట్ తో రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి రోడ్డు అభివృద్ధి పరుస్తామని తెలిపారు. అలాగే వర్షపు నీరు అండర్ పాస్ లో నిలవకుండా డ్రైనేజీ సమస్య కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే పనులు ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులకు విద్య బోధనలు అందించాలి



**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు పొందిన అంగలూరు బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను అభినందించిన ఎమ్మెల్యే**

**మరిన్ని పాఠశాలలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా చర్యలు తీసుకుంటాం**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయిలో ఉత్తమ బాలికల ఉన్నత పాఠశాలగా గుడ్లవల్లేరు మండలంలోని అంగలూరు బాలికల ఉన్నత పాఠశాల అవార్డు పొందడం పట్ల గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉత్తమ పాఠశాల అవార్డు అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్మోహనరావు, ఉపాధ్యాయ బృందం ఆదివారం ఆయన స్వగృహంలో కలసినప్పుడు ఉపాధ్యాయ బృందాన్ని, ప్రత్యేకంగా పాఠశాల హెచ్ఎం, ఎంఇఓ జగన్మోహనరావును ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభినందించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 74 మందీ ఉత్తీర్ణులు అయ్యారని, వారిలో 71 మందికి ఫస్ట్ క్లాస్ వచ్చినట్లు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే రాముకు తెలిపారు. 571 మార్కులతో కతిజ తెహరా అనే విద్యార్థిని షైనింగ్ స్టార్ అవార్డు సాధించడంతోపాటుగా ట్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు అధ్యాపక బృందం తెలిపారు. నియోజకవర్గంలోని అంగలూరు పాఠశాల రాష్ట్రస్థాయిలోనే ఉత్తమ పాఠశాలకు ఎంపిక కావడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేస్తూ అంగలూరు బాలికల ఉన్నత పాఠశాల స్ఫూర్తితో నియోజకవర్గంలోని మరిన్ని పాఠశాలలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలోని విద్యావ్యవస్థ కొత్త పుంతలు తొక్కడమే కాకుండా విద్యార్థి లోకానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, అంగలూరు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కుక్కలు బాబోయ్.. కుక్కలు!

## ప్రతి వీధిలోనూ గ్రామ సింహాలే...

## క్షణక్షణం భయం, భయంతో బతుకుతున్న నగర ప్రజలు, పిల్లలు





మచిలీపట్నం మేజర్ న్యూస్ : నగరంలో ఇటీవల ఏ వీధి చూసినా విస్తృతంగా కుక్కలే కనబడుతున్నా యి. ముఖ్యంగా పసిపిల్లలు, వృద్ధులు కుక్కల బారిన పడి బతుకు జీవుడా! అంటూ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి 'క్యూ కడుతున్నారు. అక్కడ రాబిస్ వ్యాక్సిన్ ఉంటే హమ్మయ్య అని, కాస్త స్వస్థత పొందుతున్నారు. కుక్కకాటు 'గాట్ల' వల్ల క్షణక్షణం అనుక్షణం భయం భయంతో బతుకుతున్నారు. ముఖ్యంగా భాస్కరపురం, పరాసు పేట, బైపాస్ రోడ్డు, గాంధీనగర్, ఈడేపల్లి, లక్ష్మణరావు పురం, నిజాంపేట, జవార్ పేట, శక్తి గుడి సెంటర్, జిల్లా కోర్టు సెంటర్, రామానాయుడు పేట, ఇలా ఒక్క ప్రాంతమని ఏమిటి? ప్రతి వీధిలోను కుక్కలు గుంపులు, గుంపులుగా సంచరిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

**నగరపాలక సంస్థ అధికారులారా, కుక్కల కుటుంబ నియంత్రణ మరిచారా?**

నగరపాలక సంస్థ అధికారులు, కుక్కల కుటుంబ నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం లేదని స్పష్టంగా కనబడుతోంది. నగరపాలక సంస్థ కమిషనర్ ఇటీవల నూతన సంస్కరణలకు నాంది పలుకుతున్నారు. నగరంలో స్వచ్ఛత శుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అలాగే కుక్కల బెడదను కూడా నిర్మూలించడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపకల్పన చేసి, కమిషనర్ నగరంలో కుక్కల బెడదను అరికడతారని నగర ప్రజలు ఆశిస్తున్నారు. కుక్కల కుటుంబ నియంత్రణ పై ప్రత్యేక శ్రద్ధ పెడితే బాగుంటుందని, నగర ప్రజలు అనుకోవడం గమనార్హం. కుక్కల కుటుంబ నియంత్రణ చర్యలు నగరపాలక సంస్థ చిత్తశుద్ధితో పాటించకపోవడం వల్ల, నగరంలో కుక్కల సంచారం విస్తృతంగా పెరిగిపోయింది. గత సంవత్సరంతో పోలిస్తే దాదాపు 20% పైగా కుక్కల సంతాన ఉత్పత్తి పెరిగిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

**క్షణం క్షణం భయం, భయం**

ఇటీవల సాయిబాబా గుడి సమీపంలో గల అంగన్వాడీ కేంద్రం వద్ద వీధి కుక్కలు అంగన్వాడీ బాలబాలికలపై దాడి చేయబోతే, సమయానికి ఆ ప్రాంత వాసులు స్పందించి, పిల్లలు కుక్క కాటుకు గురి కాకుండా కాపాడుకోవడం జరిగింది. నగర ప్రజలు నగరమంతా విస్తృతంగా సంచరించే కుక్కల్ని చూసి క్షణక్షణం భయభ్రాంతులకు గురి అవుతున్నారు. నడిచి వెళ్ళాలన్నా, చివరికి బైక్ మీద వెళ్లాలన్నా కూడా, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తమ పనులు చక్కబెట్టుకుంటున్నారు అనడంలో ఏమాత్రం సందేహం లేదు. రాత్రి కుక్కల అరుపులతో నగర ప్రజలకు కంటిమీద కునుకు ఉండడం లేదు. దీనికి తోడు నగరమంతా గుంపులు గుంపులుగా సంచరించే కుక్కలు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల మీద దాడి చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. నగరంలో కుక్క కాటు బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందనడంలో ఏమాత్రం సందేహం లేదు. 'ఇందు గలము, అందు లేము' అన్నట్లుగా చివరికి ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల సమీపంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇటీవల సుప్రీంకోర్టు కుక్కల బెడదను అరికట్టడానికి, నగరానికి దూరంగా ప్రత్యేక షెల్టర్లు ఏర్పాటు చేసి, వాటి సంరక్షణ బాధ్యతలు చూడాలని ఆదేశించడం జరిగింది. ఆదేశాల తీర్పును రిజర్వ్ లో పెట్టడం కూడా గమనార్హం.

**అధికారులారా ఇప్పటికైనా కుక్కల బెడదను అరికట్టండి**

నగరపాలక సంస్థ అధికారులారా! నగరంలో విచ్చలవిడిగా ప్రతి వీధిలోను సంచరిస్తున్న కుక్కలు బెడదను అరికట్టి, వాటికి ప్రత్యేక షెల్టర్లలో ఆవాసం కల్పించి, వీధి కుక్కలన్నింటికీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి, కుక్కలు బెడదను అరికట్టాలని నగర ప్రజలు కోరుతున్నారు.

**జంతువులని, పశువులని, పక్షులని, ప్రేమించడం సాకడం సహజం... అది మానవత్వం కూడా..!**

కానీ మనుషులకే కుక్కల వల్ల ప్రమాదాలు జరుగుతుంటే, వాటిని అరికట్టవల సిన బాధ్యత మన అందరిపై ఉంది కదా! విచ్చలవిడిగా సంచరించే కుక్కల బెడదను అరికట్టడానికి కుటుంబ నియంత్రణ ఒక్కటే పరిష్కార మార్గం. సరైన సంరక్షణ చర్యలు లేకపోవడం వల్ల కుక్కలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాయి. వాటికి వైద్య పరీక్షలు లేకపోవడం, వాటికి టీకాలు వేయించకపోవడం వల్ల, తరచూ అనారోగ్యానికి గురి అవుతున్నాయి. కుక్కల సంరక్షణ బాధ్యత పట్టించుకుంటే నగర ప్రజలకు కుక్కల వల్ల ముప్పు కలగదు. నగరంలో, పరిసర ప్రాంతాల్లో, ఇటీవల కుక్కలకి వింత వ్యాధులు సోకి శరీరమంతా మచ్చలు పాకుతున్నాయి. అలాంటి కుక్కలు కరిస్తే మా బతుకేమిటి? అని నగర ప్రజలు సందిగ్ధంలో పడుతున్నారు. కొన్నిచోట్ల పిచ్చికుక్కలు, మంగు మచ్చల కుక్కల కాటుకి గురికాక తప్పడం లేదు. క్షణక్షణం, అనుక్షణం కుక్కల బెడదతో నగర ప్రజలకు కంటిమీద కునుకే ఉండడం లేదు. పగలనకా, రాత్రనకా, విచ్చలవిడిగా సంచరిస్తున్న కుక్కల బెడదను అరికట్టి, నగరానికి దూరంగా ప్రత్యేక షెల్టర్లలో వాటిని ఉంచవలసిన ఆవశ్యకత నగరపాలక సంస్థకు ఎంతైనా ఉంది. అంతేకాక నగరంలోని వీధి కుక్కలన్నింటికీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించి, భవిష్యత్తులో కుక్కల సంఖ్య పెరగకుండా సుందర బందరుని, భవ్య నగరంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత నగరపాలక సంస్థకు ఎంతైనా ఉంది.! కుక్కల బెడద అరికట్టినప్పుడే, మానవ సుఖ జీవన మనుగడ..!

---



## రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయండి

**నూతన పిఏసిఎస్ చైర్మన్, సభ్యులకు అభినందనలు తెలిపిన కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ**

మచిలీపట్నం మేజర్ న్యూస్ : ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ చైర్మన్, సభ్యులుగా (పిఏసిఎస్) నూతనంగా ఎన్నిక కాబడిన వారు చిత్తశుద్ధితో రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. బందరు మండలం కానూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఏసిఎస్ ) త్రిసభ్య కమిటీ చైర్మన్ గా గోపు ప్రతాప్ నరేష్ కుమార్ సభ్యులుగా దివి మహేష్, చెక్కా నాగరాజుల పదవీ ప్రమాణ స్వీకరోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గోపు సత్యనారాయణ మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నెముక అని అలాంటి రైతులకు సేవ చేసే భాగ్యం పిఏసిఎస్ల ద్వారా నూతన కార్యవర్గం కి దక్కడం అదృష్టమ న్నారు. శిథిలావస్థకు చేరిన బ్యాంకు నూతన భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని అభినందించారు. నూతన చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన గోపు ప్రతాప్ నరేష్ కుమార్ మాట్లాడు తూ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు తన మీద పెట్టుకున్న నమ్మ కాన్ని వమ్ము చేయనన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. నూతన కార్యవర్గ స భ్యులను పలువురు కూటమి నాయకులు అభినందించారు. కూటమి నాయ కులు,రైతులు, కార్యకర్తలు, పిఏసిఎస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాయంలో 'మైత్రి' ముందంజ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : సాయంలో 'మైత్రి' ఫౌండేషన్ ముందంజలో ఉంటూ పేదలకు, అన్నార్తులకు, అభాగ్యులకు, చేయూతనిస్తోంది. బందరు మండలం గరాలదిబ్బ గ్రామానికి చెందిన అంగ్రాజు ఏసుబాబు(34) వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 2 సంవత్సరాల క్రితం వెల్డింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు హై వోల్టేజ్ లైన్స్ ను తాకడంతో తీవ్ర గాయాల పాలై కుడి కాలు,కుడి చేయి కోల్పోయాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం ఏ పనీ చేయలేని నిస్సహాయ స్థితిలో మంచానికే పరిమితమై దుర్భర జీవితం గడుపుతున్నాడు. భార్య చేసే కూలీ, నాలీ పనులతోనే ఆ కుటుంబానికి జీవనాధారం. గ్రామ పెద్ద బొడ్డు వీర వెంకటేశ్వరరావు (నాని) ద్వారా విషయం తెలుసుకున్న మైత్రి ఫౌండేషన్ బృందం తాత్కాలిక సాయంగా ఆదివారం ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేసి 'మైత్రి' తన ఉదారతను చాటుకుంది. భవిష్యత్తులో ఆ కుటుంబానికి వైద్య పరంగా అండదండలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణు కుమార్,ఉపాధ్యక్షులు ప్రసాద్,కార్యదర్శి దైవపు రాధా కృష్ణ, ఫుడ్ కమిటీ చైర్మన్ అనిల్,గరాల దిబ్బ గ్రామ పెద్దలు బొడ్డు వీర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మన చిన్నాపురం డాక్టర్ రాళ్ళపల్లి లక్ష్మణ స్వామికి దక్కిన అరుదైన గౌరవం

**ఆంధ్రప్రదేశ్ రాజ్ భవన్ నుండి ప్రత్యేక ఆహ్వానం**



మచిలీపట్నం మేజర్ న్యూస్ : 50 వేల పైచిలుకు మొక్కలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసి మచిలీపట్నం ప్రాంతాన్ని పచ్చదనం వైపు నడిపిస్తున్న మన చిన్నాపురం డాక్టర్ రాళ్ళపల్లి లక్ష్మణ స్వామికి సేవలను గుర్తించి రాజ్ భవన్ కార్యక్రమానికి రావలసిందిగా ప్రత్యేక ఆహ్వానం పంపిన గవర్నర్.

## కోగంటిని సత్కరించిన బుద్ధ వెంకన్న



కంచికచర్ల ఆగస్టు 17 మేజర్ న్యూస్ : స్థానిక వ్యవసాయ కమిటీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా శనివారం ప్రమాణ స్వీకారం చేసిన కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) తన నివాసంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోగంటి రామారావు, మాగంటి బాబు,మాగంటి పుల్లారావ తదితరులు పాల్గొన్నారు.

---



## నూతన దంపతులను ఆశీర్వదించిన చైర్మన్ చిలకలపూడి పాపారావు

కోడూరు మేజర్ న్యూస్ : కోడూరు మండలం పోటుమీద గ్రామంలో ఇటీవల వివాహం చేసుకున్న బెల్లంకొండ శ్రీనివా సరావు, వెంకటేశ్వరమ్మ కుమారుడు చంటిబాబు – శ్రావణి ల నూతన దంపతులను వారి స్వగృహమునకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ & డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు చైర్మన్‌ని శాలువాతో సత్కరించారు. చైర్మన్‌తో అంగ్రాజు శ్రీనివాస్ రావు, అవనిగడ్డ వెంకటేశ్వరరావు, దాసరి శేఖర్ బాబు, అంగ్రాజు రవి పాల్గొన్నారు.

## పీఏసీఎస్ ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందించాలి



చల్లపల్లి మేజర్ న్యూస్: పీఏసీఎస్ ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందించాలని వక్తలు కోరారు. ఆది వారం చల్లపల్లిలో పీఏసీఎస్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథి లుగా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, నియో జకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చే సి వీరబాబును ఘనంగా సత్కరించారు. సొసైటీ అభి వృద్ధికి, రైతుల ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని కోరారు. రుణాల మంజూరు, యూరియా సరఫరా, ధాన్యం కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించి రైతుల మన్ననలు పొందాలని కోరారు. లాభాల బాటలో పయనిస్తున్న చల్లపల్లి పీఏసీఎస్ జిల్లాలో ఉత్తమ స్థానం అందుకునేలా త్రిసభ్య కమిటీ ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ ఆలోచన లకు అనుగుణంగా రైతులకు ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, కొల్లూరి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పైడిపాముల స్వప్న, సిద్దినేని కుమార్ రాజా, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, మోపిదేవి మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, అడపా రాంబాబు, బాదర్ల లోలాక్షు నాయుడు, మెరకనపల్లి నరేష్, మండల పార్టీ నాయకులు పసుపులేటి రవి, తోట మురళీకృష్ణ, గోళ్ళ ప్రసాద్, బండి నాగార్జున, మడమల రంజిత్, ఉరిమి మణికంఠ, మెరకనపల్లి పీఏసీఎస్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, సొసైటీ సీఈఓలు తోట కృష్ణారావు, కోరుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దేవతా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న యువ నాయకులు



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు పరిసర ప్రాంత మైన పాలకాయతిప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం లో శ్రీ సీతారామ, లక్ష్మణ, హనుమ ధ్వజ బలిపీఠ శిఖర ప్రతిష్ట మహోత్సవ. కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు చైర్మన్ పాపారావుకి, మండలి వెంకట్రామ్‌కి ఘన స్వాగతం పలికి పూలదండతో, శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, అంగ్రాజు శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు తోట రాంబాబు, అవనిగడ్డ వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు చినబాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూతబోయిన సాయిబాబు, దాసరి శేఖర్ బాబు, అంగ్రాజు రవి తదితరులు పాల్గొన్నారు.

## గోపిశెట్టి లక్ష్మీ సంస్కరణ కార్యక్రమంలో యువ నాయకులు



**మోపిదేవి మేజర్ న్యూస్** :మోపిదేవి మండలం పెద్దకళ్ళేపల్లిలో ఆదివారం మధ్యాహ్నం గోపిశెట్టి లక్ష్మి సంస్మరణ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్ పాల్గొన్నారు. లక్ష్మి చిత్రపటానికి నివాళులు అర్పించారు. తమ డ్రైవర్ గోపిశెట్టి దుర్గాప్రసాద్ (బాబీ)ని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతా రామాంజనేయులు, నాయకులు సిద్ధినేని అశోక్ నాయుడు, గ్రామ ప్రముఖులు అరజా శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పద్మనాభం గుండెపోటుతో మృతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నీటి సంఘంల ఉపాధ్యక్షులు నామన పద్మనాభం ( 65) గుండెపోటుతో మృతి చెందారు. మండల పరిధిలోని వేకనూరు గ్రామానికి చెందిన నామన పద్మనాభం ఇటీవల నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుకు గురై అగస్మాత్తుగా మరణించడంతో వేకనూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతి చెందిన పద్మనాభంకి కుమారుడు కుమార్తె ఉన్నారు.

## విద్యుత్తు శాఖ ఏఈ రవి కుమార్‌కు ఘన సత్కారం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతంలోని విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తున్న ఘంటసాల మండల విద్యుత్తు శాఖ ఏఈ పి.రవి కుమార్ సేవలు ఆదర్శనీయమని పలువురు వక్తలు అన్నారు. ఇటీవల మచిలీపట్నంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన సేవలందించినందుకు గాను ఉయ్యూరు డివిజన్ పరిధిలో ఉత్తమ విద్యుత్తు శాఖ ఏఈగా ఘంటసాల మండలానికి చెందిన ఏఈ పి.రవి కుమార్ ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఘంటసాల పెద్దగూడెం యువకుల ఆధ్వర్యంలో ఏఈ రవి కుమార్ను కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువా, పూలబొకే అందించి ఆదివారం ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించడంతో పాటు మరిన్ని అవార్డులు అందుకోవాలని యువకులు ఆకాంక్షించారు. తనకు ఉత్తమ సేవల అవార్డు రావడానికి సహకరించిన అధికారులకు, సిబ్బందికి, వినియోగదారులకు, సత్కరించిన యువతకు ఏఈ రవి కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. దిరిశం రాజు, కొడాలి సమూయేలు, దిరిశం శ్రీను, కొండపల్లి పిచ్చేశ్వరరావు, లైన్ మెన్ కె.దేవసుందరరాజు, షిఫ్టు ఆపరేటర్ కె.ప్రసాద్, పెద్దగూడెం యువకులు పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థులైన నేటి వైద్యులు



### చల్లపల్లిలో హైవే పక్కన మొక్కను నాటుతున్న వైద్యబృందం

### స్వచ్ఛ చల్లపల్లిని సందర్శించిన వైద్యబృందం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ చల్లపల్లిని వైద్యుల బృందం సందర్శించారు. స్వచ్ఛ చల్లపల్లి సారధి డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ కలిసి గుంటూరు మెడికల్ కళాశాలలో చదువుకున్న 1974 బ్యాచ్ పూర్వవిద్యార్థుల బృందం కుటుంబ సభ్యులతో కలిసి చల్లపల్లిని సందర్శించి స్వచ్ఛ కార్యకర్తలతో కలిసి సేవలందించి, కాసానగర్ వద్ద హైవే పక్కన మొక్కలు నాటారు. వైద్యమిత్రులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి నేతృత్వంలో జరుగుతున్న స్ఫూర్తిదాయకమైన ఉద్యమాన్ని చూపేందుకు శనివారం సాయంత్రం చల్లపల్లి వచ్చారు. పద్మాభిరామంలో కోలాట ప్రదర్శన తిలకించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా గడిపారు. ఆదివారం ఉదయం 3563వ రోజు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో పాల్గొని సేవలందించారు. గతంలో వారు నాటిన మొక్కలను చూసుకుని సంతోషపడి హైవే పక్కనే మళ్లీ మొక్కలు నాటారు. చల్లపల్లి ప్రవేశ స్వాగత ద్వారం వద్ద నూతనంగా నిర్మించిన మోడరన్ బ్యారికేడ్స్‌ను డీఆర్కే దంపతులు వైద్య బృందం చేత ప్రారంభింపచేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, వ్యక్తిగత ప్రయోజనం లేకున్నా గ్రామం కోసం 11 సంవత్సరాలుగా చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. స్వచ్ఛ చల్లపల్లిలో భాగస్వాములై సేవలందించటం ఎంతో సంతోషంగా ఉందని తెలి పారు. గుంటూరు, విజయవాడ, హైదరాబాద్, నల్గొండ, పాలకొల్లు తదితర గ్రామాలకు చెందిన 22 మంది వైద్య ప్రముకులు ఈ బృందంలో ఉన్నారు. డాక్టర్ పద్మలక్ష్మి, డాక్టర్ బాలు, డాక్టర్ జాన్సీ, డాక్టర్ సుధాకర్బాబు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ నీరద, డాక్టర్ రాజేశ్వరరావు, డాక్టర్ రుద్ర, డాక్టర్ నాగరాణి, డాక్టర్ మాధవరావు, డాక్టర్ తారక్, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ వీణా, డాక్టర్ బాసు తదితరులు చల్లపల్లిని సందర్శించిన వారిలో ఉన్నారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైద్యదంపతులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ మాలెంపాటి గోపాలకృష్ణయ్య, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురవయ్యకు నివాళులర్పించిన వేల్పుల రవి, బోళ్ల రవి

**పెనుగంచిప్రోలు, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు సత్రం సెంటర్ బీసీ కాలనిలో( వడ్డెర పల్లె) సీ సీనియర్ బీసీ నాయకులు చింతల. గురవయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆదివారం పెద్ద ఖర్మ తమ్మ రేణి పంక్షన్ హాల్‌లో నిర్వహించగా ఆయన కు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల. రవికుమార్, పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ కన్వీనర్ బోళ్ల. రవికుమార్, చింతల. శ్రీను,గుంజి. లక్ష్మి ణ రావు, బత్తుల వెంకటనర్సులు గురవయ్య చిత్ర పటాని పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించి వారి కుటుంబానికి సంతాపం తెలిపారు..

## ఘనంగా కొమ్మిదేవి వరప్రసాద్ జన్మదిన వేడుకలు



**నందిగామ, మేజర్ న్యూస్:** పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు కొమ్మిదేవి వరప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త నర్వనేని మురళి మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో పలువురు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవత్త నర్వనేని మురళి, ఎల్ఐసి శ్రీధర్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కోటారు నరసింహారావు, కోవెలమడి సురేష్, కొంగర బ్రహ్మం, ఈఊరి వినోద్, కొత్త గోపి, దర్శి నాగమల్లేశ్వరరావు, మహమ్మద్ ఖాజా, వడ్లమూడి నరేష్, కోకా ఆనంద్, శేఖర్ పాల్గొన్నారు.

## 400 మందికి వైద్య పరీక్షలు



**రెడ్డిగూడెం, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** రెడ్డిగుంట గ్రామానికి చెందిన సూర్య హెల్పింగ్ హాండ్స్ ఆకుల సూర్య కిరణ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బూరుగగూడెం గ్రామంలో శ్రీ రామా రైస్ మిల్ ఆవరణలో నూజివీడు అమెరికన్ హాస్పిటల్ వైద్య బృందం చే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఐపీఎస్ అధికారి. టి ప్రసన్న రెడ్డి ప్రారంభించారు. అనంతరం 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి. వారికి 300 మందికి కళ్ళజోళ్ళు. ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందని సూర్యకిరణ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సూర్య హెల్పింగ్ హాండ్స్ అందిస్తున్న సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామినేని వీరాస్వామి నాయుడు, ప్రముఖ న్యాయవాది రామినేని వివేక్, ఆకుల సుబ్రహ్మణ్యం. కంటి వైద్య నిపుణులు దత్తు, అమెరికన్ హాస్పిటల్ వైద్య సిబ్బంది,పలువురు పాల్గొన్నారు.

## మాల వాగు చెరువు లిఫ్టు పునః ప్రారంభం



**రెడ్డిగూడెం, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రెడ్డిగూడెంలో మాలవాగు చెరువుకు 45.19 లక్షల వ్యయంతో 2018 డిసెంబర్లో అప్పటి ఎమ్మెల్యే మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు. మాలవాగు చెరువుకు ఎన్ఎస్పీ కెనాల్ పై లిఫ్ట్‌ను ఏర్పాటు చేశారు. మెట్ట ప్రాంతమైన మాలవాగు చెరువుకు నీరు లేక పంటలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయకట్టుదారుల పలుమార్లు మండల టిడిపి అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి ద్వారా మంత్రి ఉమాని కోరగా. తక్షణమే స్పందించిన అప్పటి టిడిపి ప్రభుత్వం. మాల వాగు చెరువుకు ఎత్తిపోతల పథకాన్ని నిధులు మంజూరు చేయించి. యుద్ధ ప్రాతిపదికన. ఏర్పాటు చేయడం జరిగింది. కానీ గత వైసిపి హయాంలో ఎత్తిపోతల పథకాన్ని కూడా పట్టించు కోకపోవడంతో మోటార్లు మరమ్మతులకు గురై పనిచేయకుండా పోయినాయి. శిథిలావస్థకు చేర్చారు. దీంతో మాలవాకు చెరువు అధ్యక్షులు కుమ్మరి రామారావు. రైతు పక్షపాతి. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సహకారంతో. లిఫ్ట్ కు మరమ్మతులు చేయించి.. ఆదివారం లిఫ్ట్ ను పునః ప్రారంభించారు, దీంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండపల్లసర్పంచ్, మాజీ నీటి సంఘం అధ్యక్షులు గనిపి శెట్టి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### నేడు రామలింగస్వామి ఆలయ హుండీలో లెక్కింపు

**నందిగామ, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** పట్టణం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం హుండీ కానుకల లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కే సురేష్, ఆలయ అనువంశిక ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖ నిబంధనకనుగుణంగాఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో జరిగే హుండీ కానుకల లెక్కింపులో ఆసక్తిగల భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

## కమీషనర్ తానూరి శ్రీనివాసరావుని సత్కరించిన మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



**నందిగామ, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** విశాఖపట్నం జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్‌గా ఉత్తమ సేవలకు గాను ప్రభుత్వం తన సేవలను గుర్తించి స్వతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ఉత్తమ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ గా అవార్డుతో నందిగామ వాసి, కెవిఆర్ కళాశాల పూర్వవిద్యార్థి తానూరి శ్రీనివాసరావుని సత్కరించారు. ఈ సందర్భంగా నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు మిత్రుడైన తానూరి శ్రీనివాసరావు ని వారి మిత్రబృందంతో కలిసి శాలువాతో సత్కరించి, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# "జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మెడికల్ క్యాంపు



జగ్గయ్యపేట,ఆగస్టు 17, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి అదే నిజమైన అభివృద్ధి అనే సంకల్పంతో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో బాలుర హై స్కూల్ వద్ద నిర్వహించుచున్న ఉచిత మెగా వైద్య శిబిరంలో గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున పౌరులు 653 మంది ఉచితంగా వైద్య సేవలు పొంది ఉన్నారు. వారిలో జనరల్ వైద్యమునకు సంబంధించి 232 మంది.దంత వైద్యమునకు సంబంధించి 38 మంది.కంటి వైద్యమునకు సంబంధించి 383 మంది.అందులో కంటి చూపు లోపములు ఉండి కళ్లజోడులు అవసరమైన వారు 277 మంది. వీరికి త్వరలో జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కళ్ళజోడులు అందజేయబడునని తెలియజేయుచున్నాము.కంటిలోశు క్లములకు సంబంధించి ఆపరేషన్లు చేయవలసిన వారుగా గుర్తించినవి 35 మంది పౌరలు ఉన్నవారు 13 మందివీరందరికీ త్వరలో శంకర్ నేత్రాలయం విజయవాడ వారి వద్ద ఆపరేషన్లు చేయబడునని తెలియజేయుచున్నాము. జనరల్ వైద్యం నకు సంబంధించిన ఎక్సరేలు తీయబడినవి 31 మందికి. ఈసీజీలు తీయబడినవి 41 మందికి,రక్త,షుగర్ పరీక్షలు చేయబడినవి 653 మందికి. పరీక్షల అనంతరం అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు అందజేయబడినవి.ఈ సంచార వైద్య శిబిరాన్ని ప్రజలు పెద్ద ఎత్తున ఉపయోగించుకున్నారని తెలియజేయుచున్నాము. ఈ వైద్య శిబిరంలో గత రెండు రోజులుగా వార్డు కౌన్సిలర్లు సిబిర కోఆర్డినేటర్స్ మైనేని రాధాకృష్ణ, కట్టావెంకటనరసింహారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, హై స్కూల్ హెచ్ఎం నాగేశ్వరావు, వారి సహచర సిబ్బంది, ఫౌండేషన్ వాలంటీర్లు, ఆశ వర్కర్లు, ఆర్పీలు, వాగ్దేవి కాలేజీ నర్సింగ్ విద్యార్థినీలు, యన్ఎస్ఎస్ విద్యార్థినులు, పాల్గొని విశేష సేవలు అందించి ఉన్నారు ఈ శిబిరం రేపు ఉదయం 9 గంటలకు ఆర్టీసీ కాలనీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వద్దనిర్వహించబడుతుం ది. కావున ఈ అవకాశాన్ని ఆ ప్రాంత పట్టణ, వార్డు ప్రజలు వినియోగించుకోన వలసినదిగా కోరుచున్నానని జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ అన్నారు.

## కోనయపాలెంలో ఉచిత శిబిరాలతో పేదలకు వైద్యం

**నందిగామ, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత వైద్యం అందజేయడమే లక్ష్యమని,,శ్రీసత్య సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని వాసిరెడ్డి ప్రసాద్,గుత్తికొండ రాంబాబు పిలుపుని చ్చారు. చందర్లపాడు మండలంలోని కోనాయపాలెం లో ఆదివారం సూపర్ స్పెషాలిటీ వైద్యులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వైద్యులు సీతారా మ్, యోగేంద్ర,వెంకటరమణ,ప్రేమ్ సాయి,రమ్యలతో కలిసి శిబిరాన్ని మాజీ జడ్పీటీసీ వాసిరెడ్డి ప్రసాద్,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ రాంబాబులు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్లు మట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో ఎక్కువ మంది పేద ప్రజలు చికిత్స పొందాలన్నారు.ఉచిత వైద్య శిబిరంలో 800 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వైద్య శిబిరంలో ఆధునిక పరికరాలతో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు.వాసిరెడ్డి ప్రసాద్ గుత్తికొండ రాంబాబు లు డాక్టర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చిన మహానుభావుడు మండలి

**నాగాయలంక ఆగస్టు 17 మేజర్ న్యూస్:** నాగాయలంక గ్రామములో మం డలి వెంకట కృష్ణారావు 13వ రోజు శత జయంతి వేడుకలలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన శీలం.అశ్విని కుమార్ దీవి సీమ ఆత్మ బంధువు, మండలి వెంకట క్రిష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. వరద ప్రభావిత సమయములో తుఫాను విపత్తుల సమయము లో కృష్ణారావు దీవి సిమ ప్రాంత ప్రజలకు అనునిత్యం వారికి ఆహారము, వసతులు కల్పించు టకు, సేవా సంస్థల సహాయ సహా కరములు కోరి వారికి సర్వం కోల్పోయిన దివి సీమ ప్రాంత వాసుల కష్టాల గురించి వివరించి, దాత లతో కలిసి గ్రామాలలోని నిత్యం కోల్పోయిన అభాగ్యుల కొరకు చేసిన సహాయార్ధము కొరకు అభ్యర్ధన, తదితర విష యాలు వివరించి, ప్రతి వక్క వ్యక్తి ఆయన మార్గములో నడుచు కుంటే, జీవితంలో ఉన్నత శిఖ రాలు అది రోహిం చ వచ్చు నని, తెలియజేసి తిరి. శత జయంతి వేడుకల కమిటీ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ వేడుకలలో కృష్ణారావు అభిమానులు తలశిల స్వర్ణలత, డి.సీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జున్ రావు, బండ్రెడ్డి హరి ఉప్పల ప్రసాద్ మాది వాడ.అర్జున్ రావు రేమాల బాబురావు గుడివాడ శివాజీ మండలి ఉద య భాస్కర్ తాడేపల్లి పాపారావు రేపల్లె.హర్ష తలశిల.శివశంకర్ రత్నారావు వెంకట కృష్ణారావు అభిమానులు పాల్గొని కార్యక్రమం నిర్వహించి నారు..

## నందమూరి అభిమానులు లేనిదే తెలుగుదేశం పార్టీ లేదు

**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలుగు సినిమా పరిశ్రమ గౌరవానికి భంగం కలిగించే విధంగా ప్రముఖ నటుడు, టాలీవుడ్ అగ్రనటుడు నందమూరి తారక రామా రావు( జూనియర్ ఎన్టీఆర్) గురించి చేసిన వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖం డిస్తున్నాము. ఇంత స్థాయి ఉన్న ప్రజా ప్రతినిధి ఇలాంటి నీచమై న అవమాన కరమైన మాటలు మాట్లాడటం పూర్తిగా అనర్థం, అంగీకారానికి నోచుకోదు. ఎమ్మెల్యే వెంకటేశ్వర ప్రసాద్ ప్రెస్ మీట్ పెట్టి ఎన్టీఆర్ కి బహి రంగ క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం, లేక పోతే తీవ్ర పరిణామాలు ఉంటాయి అంటూ, రెడ్డిగూడెం జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు డిమాండ్ చేశారు.

## నిత్య అన్నదాన పథకానికి భక్తుల విరాళం

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకమునకు పల్నాడు జిల్లా సత్తెనపల్లి వాస్తవ్యులు రాచమంటి శంకర్ లక్ష్మి దంపతులు రూ.25,116/- లు విరాళంగా అందజేసి ఉన్నారు వారికి ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ సిబ్బంది శ్రీ స్వామివారి ప్రసాదములు, శేష వస్త్రములు అందజేయడం జరిగినదని ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి నూతక్కి వెంకట సాంబశివరావు తెలియజేసినారు.

## జనవిజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**తిరువూరు మేజర్ న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించు బి.పి, షుగర్, ఫిట్స్‌ల రెగ్యులర్ వైద్య శిబిరానికి ఆదివారం 950 మంది రోగులు హాజరైనారు, జనవిజ్ఞాన వేదిక తిరువూరు వారి ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా స్థానిక నాగార్జున పాఠశాలలో నిర్వహిస్తున్నరు, ఈ కార్యక్ర మంలో రోగులకు రెండు నెలలకు సరిపడ మందులను ఉచితంగా అందచే శారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ బి.పి, షుగర్‌లు కేవలం మందుల వాడకం తోనే నియంత్రణ లో ఉండవని, సరైన ఆహార నియమాలు పాటించాలని, రోజులో రెండు సార్లు మాత్రమే ఆహారం తీసుకోవాలని, ఒక్క పూట తప్పనిసరిగా తృణ ధాన్యాలను వాడాలని,క్రమం తప్పకుండా వ్యాయా మం చేయాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.సత్యతేజ, డా.వి.రవీంద్ర, డా.లక్ష్మణరావు, మదర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ విద్యార్థులు, జనవిజ్ఞాన వేదిక నాయకులు వాలంటీర్లుగా సేవలందించారు.

## దాసాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి విరాళం

**తిరువూరు మేజర్ న్యూస్ :** ఎంతో ప్రతిష్టాత్మకంగా శరవేగంగా ముస్తాబైన తిరువూరు పాటిమీద దాసాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కొరకు నాళ్ల మురళి బాబు, ధర్మపత్ని రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు 5116 రూ విరాళం ఆదివారం అందజేశారు, దేవాలయ ట్రస్టు సభ్యులు కొల్లిపర సుబ్బారావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ మరింగంటి పార్థసారదాచార్యులు, ఆల య పూర్వ అర్చకులు శ్రీమాన్ మరింగంటి రామకృష్ణ చార్యులు, శ్రీమాన్ మ రింగంటి శ్రీనివాసచార్యులు గార్ల చేతులమీదుగా ఈ విరాళాన్ని అందజేశారు.

## పెనుగొలను హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**విసన్నపేట మేజర్ న్యూస్ :** గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామ హై స్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆది వారం ఉత్సాహంగా జరి గింది. ఈ సందర్భంగా వారి గురువులు ఆచంట రవికుమార్ దంపతు లను సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఆత్మీయగా పలకరించుకొని చదువుకున్న రోజుల్లో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇటీవల జరిగిన ఇంటర్నేషనల్ సౌత్ ఏసియన్స్ గేమ్స్ లో లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో పోటీలో మూడు బంగారు పథకాలు సాధించిన వారి మిత్రుడు రాళ్లచర్ల రమణయ్యను ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధా నోపాధ్యాయులు ఎం కిష్టాపర్, కమిటీ అధ్యక్షులు సాయిబాబా, పూటుకూరు నారాయణరావు, హై స్కూల్ యాజమాన్య కమిటీ అధ్యక్షుడు ఆదూరి ఆంజనేయులు, సంగెపు దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్ల లో కుక్కల స్వైరవిహారం

**కంచికచర్ల ఆగస్టు 17 మేజర్ న్యూస్ :** కంచికచర్లలో వీధి కుక్కలు స్థానికులను బెంబేలెత్తిస్తున్నాయి. గుంపులు గుంపులుగా కుక్కలు తిరగడంతో ఆ మార్గం వైపు వెళుతున్న పాదచారులపై దాడులకు దిగుతున్నాయి.వీధుల్లో చిన్న పిల్లలు తిరగడానికే భయాందోళన చెందుతున్నారు. వీధులలో మనుష లు తిరిగే పరిస్థితి లేకుండా పోయింది. కొత్తనీరు తాగటంతో పలుకుక్కలు పిచ్చెక్కి మనుషులపై దాడులు చేస్తున్నాయని స్థానిక ఆందోళన చెందుతున్నా రు. వీధికి 10నుండి 15 వరకు కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతు న్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వెంట కుక్కలు ఎగబడుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు భయంతో ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానిక పంచాయతీ అధికారులు, నాయకులు వీటిని నియంత్రించే ప్రయత్నం చేయకపోవడం శోచనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకి పెరుగుతున్న కుక్కల బెడద గురించి స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, నాయకులు స్పందించి వీధి కుక్కలను కట్టడి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాజువేపై ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రయాణించాలి



**వత్సవాయి, ఆగస్టు 17,మేజర్ న్యూస్ :** వత్సవాయి మం డలం లింగాల ము న్నేరు నది కాజువే వద్ద వరద ప్రవాహం కొంత తగ్గుముఖం పట్టింది. కాజు వే మీద వాహనాల రాకపోకలు సమయంలో గమనించి ప్రయాణించాలి. పోలంపల్లి డ్యామ్ వద్ద నీటిమట్టం పదిన్నర అడుగులకు చేరింది. పోలంపల్లి నుంచి దిగువ కృష్ణానదికి 25వేల క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేశారు.లింగాల వద్ద మున్నేరు నది వంతెనను తాకుతూ ప్రమాదకర స్థాయిలో నిన్నరాత్రి వరకు ఉధృతంగా ప్రవాహం.ప్రస్తుతానికి అర్ధరాత్రి నుంచి వరద కొంచెం తగ్గుముఖం పట్టింది.ఇవాళ ఉదయం జిల్లా కలెక్టర్ పర్యటించిన వరద ప్రవాహం ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రజలు, అధికారులకు పలు సూచనలు చేశారు.

## జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఆకస్మిక తనిఖీ

**జగ్గయ్యపేట, ఆగస్టు 17,మేజర్ న్యూస్:** జగ్గయ్యపేట, వత్సవాయి మండ లంలో జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశా ఆదివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో వరద ప్రాంతాలను పరిశిలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. లింగాల బ్రిడ్జి యొక్క రిపేరులను పరిశీలించటము జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి మండల పరిషత్ అ భివృద్ధి అధికారి జి.నితిన్, జగ్గయ్యపేట మండల తహసిల్దార్ ఎన్.మనో హర్, వత్సవాయి తహసిల్దార్,, రెండు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మద్ జాఫర్ జన్మదిన వేడుకలు

**నందిగామ, ఆగస్టు 17, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ ఏజెన్సీ మహమ్మద్ జాఫర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాఫర్ మిత్రమండలి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం, స్వీట్స్ పంపిణీ నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు జాఫర్ కు పుట్టినరోజు శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యులు తాటి రఘు, కొప్పు రమేష్, డివిఎల్ నారాయణ, శేఖర్ మాస్టర్, గాడిపర్తి రామ కృష్ణ, లగడపాటి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై వివాదాలకు గొడవలకు దూరంగా ఉంటాం..

**నందిగామ, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** పోలీస్ స్టేషన్ పరిధిలో చెడు నడత కలిగి, వివిధ కేసులలో ఎదుటివారిపై ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్న వారందరికీ ఆదివారం నాడు పోలీసు వారు కౌన్సిలింగ్ నిర్వహించారు.. ఈ క్రమంలో వారందరూ కూడా ఇకపై ఎటువంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేసినారు. ఈ సందర్భంగా నందిగామ పోలీసు వారు మాట్లాడుతూ నందిగామ టౌన్, మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని అటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా నందిగామ టౌన్ సిఐ వైవియల్ నాయుడు, పోలీస్ సిబ్బంది కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు.

## లింగాల మునేర్ బ్రిడ్జిపై రాకపోకలు బంద్

**వత్సవాయి,ఆగస్టు 17 మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు దిగువున ఉన్నటువంటి లింగాల మునేరుకు వరద ఉధృతి రావటం వలన మునేరు అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారి చేస్తున్నారు. కావున ప్రయాణికులు గమనించగలరు.లింగాలు బ్రిడ్జి పై రెండు వైపులా వాహనాలు వెళ్లకుండా రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టారు. హెచ్చరిక బోర్డులో ఏర్పాటు చేసినందున వాహనదారులు సూచించిన మార్గాన ప్రయాణించాలని పలు శాఖల అధికారులు కోరుతున్నారు.

## వైభవంగా కొత్తపేట గంగానమ్మ తల్లి జాతర



**గన్నవరం, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** గన్నవరం గ్రామంలో కొత్తపేట ఆలయము లో గంగానమ్మ తల్లి జాతర ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిం చగా, భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. డప్పులు, పంబాల వాయిద్యాలు, వేషధారణలు, నృత్యాలతో ఆలయ పరిసరాలు ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. దూరదూరాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం విశేషం. గ్రామదేవతగా, శక్తి స్వరూపిణిగా పూజించే గంగమ్మ తల్లి భక్తులకు వరాల తల్లిగా ప్రసిద్ధి చెందారు. ఆమెను దర్శించుకుంటే కష్టాలు తొలగిపోతాయని, సుఖశాంతులు లభిస్తాయని భక్తుల నమ్మకం. తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఒకానొక కాలంలో రాక్షసుడిని సంహరించి ప్రజలను కాపాడినదే గంగమ్మ తల్లి అని పురాణం చెబుతోంది. అప్పటి నుండి ఆమెను గ్రామదేవతగా పూజిస్తున్నారు. జాతర సందర్భంగా గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు.

# ఎరువుల లెక్కా పక్కాగా ఉండాలి..

**పక్కదారి పడితే క్రిమినల్ కేసులు**

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు**

**అవకతవకలకు తావులేకుండా ఆకస్మిక తనిఖీలను విస్తృతం చెయ్యండి**

**దుకాణాలు, సొసైటీల వద్ద కంట్రోల్ రూమ్ నంబర్ ప్రదర్శించండి**

**నానో ఎరువుల వినియోగంతో డబ్బు ఆదాతో పాటు అదనపు ప్రయోజనాలు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 17, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ పనులు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉన్నాయని.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఒక్క కిలో కూడా ఎరువులు పక్కదారి పట్టకూడదని.. ఎవరైనా డైవర్షన్ కి పాల్పడితే క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం కలెక్టర్ లక్ష్మీశ.. వ్యవసాయ, సహకార, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొరత అనే మాటకు ఆస్కారం లేకుండా సమృద్ధిగా ఎరువులు ఉన్నాయని.. పక్కదారి పట్టకుండా, ప్రతి రైతుకూ న్యాయబద్ధంగా ఎరువులు పొందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రైతులు అవసరం మేరకు మాత్రమే ఎరువులు తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువుల సరఫరాకు సంబంధించి ప్రతి లెక్కా పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ఫిజికల్, ఆన్‌లైన్ రికార్డులతో పాటు లావాదేవీలు పారదర్శకంగా ఉండాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 6,388 మెట్రిక్ టన్నుల యూరియాతో పాటు డీఏపీ, ఎంవోపీ, ఎస్ఎస్‌పీ కాంప్లెక్స్.. ఇలా మొత్తం 23,820 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే ఎరువులను సరైన విధంగా వినియోగించాలని, అవసరానికి మించి తీసుకోకుండా అవగాహన కల్పించాలని సూచించారు. నానో ఎరువుల వినియోగంతో బహుళ ప్రయోజనాలున్నాయని.. నానో యూరియా, నానో డీఏపీ వంటి వాటిని ఉపయోగించడం వల్ల పంట నాణ్యత, ఉత్పత్తి పెరగడంతో పాటు నేల, గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు వీలుంటుందన్నారు. సంప్రదాయ ఎరువుల కంటే తక్కువ ధరలోనే ఇవి లభ్యమవుతాయని, చాలా తేలిగ్గా స్ప్రే చేయొచ్చని వివరించారు. ఎరువులు సరఫరాపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని, ఈ నంబర్ ను ఎరువులు దుకాణాలు, సొసైటీల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎరువులను అధిక ధరలకు అమ్మడం, ఇతర ప్రయోజనాలకు మళ్ళించడం వంటి వాటివి తారసపడితే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

**వర్షాలు, వరదలపై అప్రమత్తంగా ఉండాలి**

వచ్చే మూడు రోజుల పాటు భారీ వర్షాలు, వరదలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నదికి వెళ్లే మార్గాలు, వాగులు వంకల వద్ద బాగా కనిపించేలా హెచ్చరిక బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించారు. నిరంతరం అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.మాధురి, కె.బాలకృష్ణ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో మనవ్ కలంకారీ షోరూమ్ ప్రారంభం





**విజయవాడ మేజర్ న్యూస్ :** నగరంలోని పుష్ప హోటల్ సెంటర్‌లో, ఎంజే నాయుడు హాస్పిటల్ పక్కన నూతనంగా మనవ్ కలంకారీ షోరూమ్ ను ఏర్పాటు చేశారు. ఈ షోరూమ్‌ను సంస్థ చైర్మన్ నవీన్, మనోజ్ఞ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నవీన్ మాట్లాడుతూ, తమకు హైదరాబాద్, మచిలీపట్నం లో బ్రాంచ్ లు ఉన్నాయని, ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో. అదే ఉత్సాహంతో విజయవాడలో మూడవ బ్రాంచ్‌ను ప్రారంభించమని తెలిపారు.

ఈ షోరూమ్‌లో టాప్‌లు, లెగ్గిన్స్, స్టిచబుల్ బ్లౌజులు, బెడ్ షీట్స్, చందేరి, కోట, ఉప్పాడ, జార్జెట్ చీరలు వివిధ రకాల వస్త్రలు, షర్ట్స్, స్టోల్స్, చున్నీస్,దివాన్ సెట్స్ లభిస్తాయని చెప్పారు. ఇవన్నీ 100% ఆర్గానిక్ కలర్స్‌తో తయారవుతున్నాయని, బ్లాక్ ప్రింటింగ్ విధానంతో తయారు చేసినవేనని చెప్పారు. “23 పద్ధతుల్లో కలంకారి వస్త్రాలు తయారు అవుతాయని,ఒక వస్త్రం పూర్తి అవడానికి 43 రోజుల వ్యవధి పడుతుందని వెల్లడించారు. కలంకారి శైలిని ప్రపంచ వ్యాప్తంగా అందించే లక్ష్యంతో మనవ్ కలంకారి అవుట్లెట్లు ప్రారంభించామని ప్రపంచంలోనే తోలి అవుట్ లెట్ ను తామే ప్రారంభించామని చెప్పారు. ఈ షోరూమ్ విజయవంతం కావాలని, ప్రజల మద్దతు అందించాలని నవీన్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్స్ శ్యాం లాల్, శాంతి శ్రీ పాల్గొని మనవ్ కలంకారి షోరూమ్ ను ప్రారంభించారు.

## ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలిరావాలి

**విజయవాడ నగర పాలక సంస్థ సిబ్బందికి సహకరించండి : కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : కొండ ప్రాంతాలలో వరద ముంపు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని విజయవాడ నగర పాలక సంస్థ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదివారం సాయంత్రం శాఖాధిపతులు, స్పెషల్ ఆఫీసర్లతో టెలికాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో కొండ ప్రాంతాలలో, వరద ముంపు ప్రాంతాలలో ప్రమాదానికి గురి అయ్యే అవకాశమున్న ఇల్లులు ఎన్ని అందులో నివసిస్తున్న ప్రజలు ఎంతమంది ఉన్నారు అని అసిస్టెంట్ సిటీ ప్లానర్లను అడగగా, సర్కిల్ 1 అసిస్టెంట్ సిటీ ప్లానర్ చంద్రబోస్ కొండప్రాంతాలలో ప్రమాదానికి గురి అయ్యే ఇళ్లు 10 ఉన్నాయని, సర్కిల్ 3 అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు 15 ఉన్నాయని, 15లో అత్యంత ప్రమాదానికి గురి అయ్యే ఇల్లు రెండు ఉన్నాయని, వారికి ఎంత అవగాహన కల్పించిన వారు ఇప్పుడు కాదు తర్వాత వెళ్తామంటూ దాటేస్తున్నారని తెలిపారు. కమిషనర్ ధ్యానచంద్ర కొండ ప్రాంతాలలో ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉన్న ఇళ్లను పూర్తిస్థాయిలో పరిశీలించి సంపూర్ణ నివేదికను తమకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వరద హెచ్చరికలు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ జారీ చేసి దగ్గర నుంచి విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు వరద ముంపు, కొండ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి సురక్షిత ప్రదేశాలకు తరలిరావాలని అవగాహన కల్పిస్తున్నప్పటికీ వారు వినని పక్షంలో పోలీసులు, రెవెన్యూ శాఖ సహకారంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ముంపు ప్రాంతానికి దగ్గరలో అన్ని వసతులు కల్పించిన ఒక పునరావసకేంద్రం ఉండేటట్టు కచ్చితంగా చూసుకోవాలని ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ ను ఆదేశించారు. ప్రతి పునరావాస కేంద్రంలో ప్రజలకు భోజనం సదుపాయాలకు ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. స్పెషల్ ఆఫీసర్లు తమ తమ వార్డుల్లో గల వర్ధమపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ప్రత్యేక శ్రద్ద తీసుకొని వారికి కచ్చితంగా అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.



మద్ది బాబు రాజేంద్రప్రసాద్



చందోలు వెంకటేశ్వర్లు

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**సిఎస్‌కు ఎస్సీ ఎస్టీ యూఎస్ లేఖ**

**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైనటువంటి సమస్యలను ప్రత్యేక చొరవతో పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్ది బాబు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి చందోలు వెంకటేశ్వర్లు రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి రాసిన లేఖలో కోరారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57ను రాష్ట్రంలో అమలు చేసి 2004 సెప్టెంబరు ఒకటో తేదీకి ముందు విడుదలైన నోటిఫికేషన్ల ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే వర్తింపజేయాలని, సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని,30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న మూడు డీఏలు చెల్లించాలని 11వ పిఆర్సి, పాత డిఎ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పదవి విరమణ చేసిన ఉద్యోగస్తులకు గ్రాట్యూటీ, కమ్యూటేషన్, ఎన్కాష్మెంట్ బకాయిలను చెల్లించాలని కోరారు. పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టి వారి కుటుంబాలను ఆదుకోవాలని, మునిసిపల్ యాజమాన్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ లేఖలో విన్నవించారు.

## ఎంపీ కేశినేనిని కలిసిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**ఏసీఏ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎంపీ కి శుభాకాంక్షలు**



**విజయవాడ మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదివారం గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ కు పుష్పగుచ్ఛం అందించి ఎమ్మెల్యే గౌతు శిరీష శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గౌతు శిరీష ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహుకరించారు. ఆ తర్వాత కాసేపు వీరిరువురు రాష్ట్ర రాజకీయాలపై పలు అంశాలు చర్చించుకున్నారు.




**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999